మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి: జేడీఏ

మక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఉషాదయాళ్

వర్ధన్నపేట/ఖానాపురం, డిసెంబర్ 20: రైతులు పంటల సాగుకు మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని జేడీఏ ఉషాదయాళ్ సూచించారు. వర్ధన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ ఆహార మిషన్ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ సారంగంతో కలిసి బుధవారం ఆమె మక్కజొన్న, వరి నార్లను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. తెగుళ్ల నివారణకు ఏఈవోలు, ఏవోలను సందర్శించాలని సూచించారు. యాసంగిలో ఆర్‌ఎన్‌ఆర్ 15048, కేఎన్‌ఎం 1638, కేఎన్‌ఎం 733, డబ్ల్యూజీఎల్ 962 వరి రకాలను సాగు చేయాలని సూచించారు. దొడ్డు రకాలైతే జేజీఎల్ 24423, కేఎన్‌ఎం 118, జేజీఎల్ 18047, ఎంటీయూ 1010 వరి విత్తనాలు వాడుకోవచ్చన్నారు. అలాగే, ఆమె ఖానాపురంలో మక్కజొన్న, కంది, మిర్చి పంటలను వ్యవసాయాధికారులతో కలిసి పరిశీలించారు. రైతులకు సస్యరక్షణ చర్యలపై వివరించారు. ఆమె వెంట ఏఈవో సంధ్య, రైతులు పాల్గొన్నారు.

లాడ్జిలో మహిళ అనుమానాస్పద మృతి

గిర్మాజీపేట, డిసెంబర్ 20: లాడ్జిలో మహిళ అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. ఇంతేజార్‌గంజ్ సీఐ ఎం శ్రీనివాస్ కథనం ప్రకారం.. వరంగల్ చౌరస్తాలోని లాస్య లాడ్జిలో రామన్నపేటకు చెందిన ఎం శారద(45) ఓ వ్యక్తితో కలిసి మంగళవారం రాత్రి రూమ్‌ను అద్దెకు తీసుకున్నారు. కాసేపటికి మహిళకు ఛాతిలో నొప్పి వస్తుందంటూ ఆమెతో వచ్చిన వ్యక్తి బయటకు వెళ్లాడు. అతడు తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన నిర్వాహకులు రూమ్‌కు వెళ్లి చూడగా మహిళ మృతి చెంది ఉంది. నిర్వాహకుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆమె మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు. మహిళ కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
నల్లబెల్లి బ్రాంచ్, వరంగల్ రూరల్ జిల్లా. రీజనల్ ఆఫీస్: వరంగల్

అకౌంట్ నం. 73122033037

రుణగ్రహీతకు డిమాండ్ నోటీసు

మరణించిన రుణగ్రహీత లేట్ శ్రీ రాజారతన్ సింగ్ న్యాయవారసులు అనగా శ్రీమతి మాలోత్ బీను, భర్త మాలోతు రాజారతన్ సింగ్, మాలోత్ జయరాజ్ సింగ్, తండ్రి మాలోతు రాజారతన్ సింగ్ మరియు మాలోతు కీర్తిరాజ్ సింగ్, తండ్రి రాజారతన్ సింగ్ మరియు హామీదారులు: 1) శ్రీ మాలోతు సునీల్ కుమార్, తండ్రి కమాస్ రావు, R/o. బిలానాయక్ తాండా, రామతీర్థం (గ్రా), నల్లబెల్లి (మం), వరంగల్ జిల్లా, 2) శ్రీ మాలోతు సూరిబాబు, తండ్రి ముకుందం, R/o. బిలానాయక్ తాండా, రామతీర్థం (గ్రా), నల్లబెల్లి (మం), వరంగల్ జిల్లా వారు బ్యాంక్ నుండి వారు పొందిన రుణ వసతి యొక్క ప్రిన్సిపల్ మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు రుణములు నిరర్థక ఆస్తులుగా (NPA) వర్గీకరించ బడినవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. చివరిగా వారిచే తెలుపబడిన చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని, సెక్షన్ 13(2) క్రింద నోటీసులు వారికి జారీ చేయబడినవి కానీ, అవి వారికి అందజేయబడకుండానే తిరిగి వచ్చినవి. అందువలన, వారికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలముగా తెలియజేయబడుచున్నది.

రుణగ్రహీత & హామీదారుల పేరు	ఆస్తుల వివరాలు/ఎన్‌ఫోర్స్ చేయదగిన సెక్యూర్డు ఆస్తుల చిరునామా	NPA తేది	బకాయి మొత్తం (నోటీసు తేది నాటికి)
లేట్ శ్రీ రాజారతన్ సింగ్ న్యాయవారసులు అనగా శ్రీమతి మాలోత్ బీను, భర్త మాలోతు రాజారతన్ సింగ్, మాలోత్ జయరాజ్ సింగ్, తండ్రి మాలోతు రాజారతన్ సింగ్ మరియు మాలోతు కీర్తిరాజ్ సింగ్, తండ్రి రాజారతన్ సింగ్ హామీదారులు: 1) శ్రీ మాలోతు సునీల్ కుమార్, తండ్రి కమాస్‌రావు, R/o. బిలానాయక్ తాండా, రామతీర్థం(గ్రా),నల్లబెల్లి (మం),వరంగల్ జిల్లా, 2) శ్రీ మాలోతు సూరి బాబు, తండ్రి ముకుందం, R/o. బిలానాయక్ తాండా, రామతీర్థం (గ్రా), నల్లబెల్లి (మం), వరంగల్ జిల్లా	వరంగల్ రూరల్ జిల్లా, నల్లబెల్లి మండలం, రామ తీర్థం గ్రామం, బిల్‌నాయక్ తాండా వద్ద గల 1080 చదరపు గజాల విస్తీర్ణం, ఇంటి నం. 2-53/ 1, కలిగిన బిల్టప్ ఏరియా కలిగిన ఆస్తి యావత్తు. ఇది శ్రీ మాలోతు రాజా రతన్ సింగ్, తండ్రి మాన్‌సింగ్, బిల్‌నాయక్ తాండా, రామతీర్థం గ్రామం, నల్లబెల్లి మండలం, వరంగల్ రూరల్ జిల్లా పేరున కలదు మరియు సరిహద్దులు: **తూర్పు:** జి.పి. రోడ్డు, **పడమర:** మాలోతు మనోహర్ వ్యవసాయ భూమి, **ఉత్తరం:** మాలోతు కరణ్ సింగ్ ఖాళీ స్థలం, **దక్షిణం:** మాలోతు కరణ్ సింగ్ ఇల్లు.	01-09-2023 డిమాండ్ నోటీసు తేది 21-09-2023 09-10-2023న అందజేయ బడకుండా తిరిగి వచ్చినది	రూ. 1,86,594.83 పై + 21-09-2023 నుండి వడ్డీ & ఖర్చులు

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీసు కొరకు చర్యలు చేపట్టబడుచున్నవి. పైన పేర్కొనిన రుణగ్రహీత మరియు/ లేదా వారి హామీదారు (వర్తించేటప్పుడు) ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోపుగా బకాయి మొత్తమును చెల్లించవలసిందిగా ఇందుమూలముగా కోరబడుతున్నారు. లేనిచో ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాలపరిమితి ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13లోని సబ-సెక్షన్ (4) క్రింద తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది: 20-12-2023
ప్రదేశం: నర్సంపేట
సం/- అభీకృత అధికారి/చీఫ్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Computer Operators, GNM Nurses, OT-Technicians & Compounders. Cont: Guardian Hospital, Opp: L.B. College, Warangal. Time: 12pm to 2 pm.
NTW-0325

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటవని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

CHANGE OF NAME

★TELJEERU LAVANYA, R/o. 4-169/2, Shamirpet, Jangaon, Warangal (TS) have Changed My Name to MADDURI VANITHA, W/o. Teljeeru Jitendar for all future purposes.
NT-07686

★I, TANGELLA AVINASH, S/o. Devendar, R/o. 16-3-740, Ekashila Nagar, Karimabad, Warangal, TS. Changed My Name as THANGELLA AVINASH, S/o. Devendar.
NT-324476

CHANGE OF NAME

I, the undersigned **DODLE RADHIKA** (New Name), Previously called **LAKKAVATHULA RADHIKA** (Old Name), R/o H.No. 1-1-710/501, Vimala Homes, Siddartha Nagar Street-I, Lane-3, Kazipet, Hanumakonda Dist-506003, T.S India and solemnly declare.

CHANGE OF NAME

I, **AMBATIPALLY SWETHA** (New Name) **W/o AMBATIPALLY VENUGOPAL RAO** Previously called **THAKKALLAPALLI SUNITHA D/o THAKKALLAPALLI RAMA RAO** (Old Name), R/o H.No. 2-8-638/1/5, Bhavani Nagar, Hanamkonda, Hanumakonda Dist.-506001. T.S India and solemnly declare.

BUSINESS OFFER

★ఉ: 6 గం.ల నుండి మ: 12 గం.ల వరకు బైక్ ద్వారా గ్రామాల్లో తిరిగి శ్రీ విజయలక్ష్మి వెజ్ & నాన్ వెజ్ పచ్చళ్ళు అమ్మటం ద్వారా నెలకు 30 వేలు ఆపైన ఆదాయం వస్తుంది. బైక్ తప్పనిసరి. సంప్ర: 8143909459.
NTW-322883

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

టెన్త్ ఫలితాల్లో మొదటి స్థానంలో నిలపాలి: వరంగల్ కలెక్టర్

పర్వతగిరి: రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

వర్ధన్నపేట, డిసెంబర్ 20 : టెన్త్ వార్షిక పరీక్షల్లో వరంగల్ జిల్లా మొదటి స్థానంలో నిలిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆమె డీఈవో వాసంతితో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల రికార్డులను పరిశీలించి మాట్లాడారు. రోజూ సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని టీచర్లకు సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల పరీక్షలు, రిజిస్టర్లు, రికార్డులను యాప్‌లో నమోదు చేయడం తదితర వివరాలను అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. బేస్‌లైన్ పరీక్షలను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట డీఈవో వాసంతి, నోడల్ అధికారి లింగారెడ్డి, ఎంఈవో రంగయ్య, హెచ్‌ఎం భిక్షపతి ఉన్నారు.

కార్మికులకు 10 శాతం వేతనాల పెంపు

భూపాలపల్లి: వరంగల్ జిల్లాలోని ఎన్‌ఎంఆర్ కార్మికులకు వేతనాలు పది శాతం పెంచినట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. బుధవారం రాత్రి కలెక్టరేట్‌లో ఎన్‌ఎంఆర్ కార్మికుల వేతనాలు సవరించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని పెంచిన పది శాతం వేతనాలను గురువారం నుంచి అమలు చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు.

పర్వతగిరి మోడల్ స్కూల్ తనిఖీ

పర్వతగిరి: మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌ను కలెక్టర్ ప్రావీణ్య తనిఖీ చేశారు. పాఠశాలలో డిజిటల్ క్లాసుల నిర్వహణను ప్రశంసించారు.

సుచరితకు డాక్టరేట్

హనుమకొండ సిటీ, డిసెంబర్ 20: హన్మకొండకు చెందిన ఇమ్మడి రమ్య సుచరిత డాక్టరేట్ అందుకున్నారు. చైత్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో రసాయన శాస్త్రం విభాగంలో ప్రొఫెసర్ నరసింహ ఆధ్వర్యంలో 'సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవాల్యూయేషన్ ఆఫ్ నోవెల్ ఫ్యూజ్డ్ 1, 2, 3-ట్రయజోల్స్'పై ఆమె పరిశోధన పూర్తి చేశారు. యాంటీ క్యాన్సర్, యాంటీ బ్యాక్టీరియల్ అణువులను కనుగొని తన పరిశోధనాత్మక గ్రంథాన్ని సమర్పించడంతో ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేశారు. యూనివర్సిటీ కులపతి సీహెచ్ పురుషోత్తం రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సీహెచ్ సాత్వికా రెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్ రమ్య సుచరితను అభినందించారు.

27న బల్దియా సర్వసభ్య సమావేశం

వరంగల్, డిసెంబర్ 20 : బల్దియా సర్వసభ్య సమావేశం ఈ నెల 27న నిర్వహించనున్నట్లు కార్యదర్శి విజయలక్ష్మి తెలిపారు. మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన ఉదయం 11.30 గంటలకు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో మూడు ఎజెండా అంశాలను చేర్చారు.

గుడుంబా విక్రయిస్తున్న మహిళ అరెస్టు

భూపాలపల్లి, డిసెంబర్ 20: భూపాలపల్లి మండలం గుంటూరుపల్లిలో గుడుంబా విక్రయిస్తున్న చిట్టమ్మను బుధవారం అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ బీ చంద్రమోహన్ తెలిపారు. ఆమె వద్ద నుంచి 12 లీటర్ల గుడుంబాతో పాటు అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు.

మేయర్ గుండు సుధారాణికి సమస్యలు వివరిస్తున్న కార్పొరేటర్లు

డివిజన్ల సమస్యల పరిష్కారానికి చర్యలు

గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి

వరంగల్, డిసెంబర్ 20: డివిజన్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బుధవారం కార్పొరేషన్‌లో వరంగల్ తూర్పు, పరకాల నియోజవర్గాలకు చెందిన కార్పొరేటర్లు ఆమెను కలిశారు. డివిజన్‌లలో నెలకొన్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సరఫరా, వీధి దీపాలు, శానిటేషన్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన ఆమె త్వరలోనే కమిషనర్‌తో చర్చించి డివిజన్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. త్వరలోనే క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని చెప్పారు. డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొరేటర్లు మరపల్ల రవి, దిడ్డి కుమారస్వామి, సుంకరి మనీషా, గందె కల్పన, కావేటి కవిత, పోశాల పద్మ, గుండు చందన, బైరబోయిన దామోదర్‌యాదవ్, వస్కుల బాబు, ముస్కమల్ల అరుణ, గద్దె బాబు, చింతాకుల అనిల్ కుమార్, బస్వరాజ్ శిరీష, బస్వరాజ్ కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్, మహ్మద్ పుర్ఖాన్, భోగి సువర్ణ, ఆకుల మనోహర్, బాల్నె సురేశ్ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, నీహెచ్ మహేందర్‌జీ

పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

హనుమకొండ, డిసెంబర్ 20: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా తయారీతో పాటు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. ఎన్నికల నిర్వహణపై బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హనుమకొండ జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవోలు రమేశ్, శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనా అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మడికొండ: ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కడిపికొండలో జరిగింది. ఎస్సై రాజబాబు కథనం ప్రకారం.. కడిపికొండకు చెందిన జిర్ర రమేశ్ మద్యానికి బానిస కావడంతో అతడి భార్య 2016లో వెళ్లిపోయింది. 2019లో రమేశ్ తల్లి మరణించడంతో ఒంటరిగా ఉంటున్నాడు. మనస్తాపానికి గురైన అతడు మంగళవారం సాయంత్రం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి అన్న శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలి: అడిషనల్ డీఆర్డీవో

అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరావు

దామెర, డిసెంబర్ 20: నర్సరీల్లో మొక్కలను ఏపుగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాసరావు ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రతి నర్సరీలో పదివేల మొక్కలను పెంచాలన్నారు.

కోటను సందర్శించిన విదేశీయులు

భూపాలపల్లి, డిసెంబర్ 20 : ఓరుగల్లు కోటను విదేశీయులు బుధవారం సందర్శించారు. అమెరికా, పోలాండ్‌కు చెందిన నలుగురు పర్యాటకులు కోటలోని చారిత్రక కట్టడాలను వీక్షించారు. వారికి సేవా టూరిజం కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కుసుమ సూర్యాకిరణ్ కాకతీయుల చరిత్రతో పాటు కోటలోని చారిత్రక, పర్యాటక కట్టడాల గురించి వివరించారు.

ముగిసిన రాష్ట్రస్థాయి సంగీత, నృత్య పోటీలు

పోచమ్మమైదాన్, డిసెంబర్ 20: సద్గురు శివానందమూర్తి జయంతి సందర్భంగా ములుగు రోడ్డులోని సప్తధామంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సంగీత నృత్య పోటీలు బుధవారం ముగిశాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వందలాది మంది కళాకారులు తమ ప్రతిభను కనబరిచారు.

రాష్ట్రస్థాయి గణిత సెమినార్‌కు ఉపాధ్యాయులు

పోచమ్మమైదాన్, డిసెంబర్ 20: ఉపాధ్యాయులు పోగు అశోక్, వనం శ్రీవాణి రాష్ట్రస్థాయి గణిత సెమినార్‌కు ఎంపికయ్యారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల నుంచి పరిశోధన పత్రాలు స్వీకరించారు. వరంగల్ ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌళి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అశోక్, లక్ష్మీపురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీవాణిని ఎంపిక చేశారు. వీరు ఈ నెల 22న హైదరాబాద్‌లో ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.

తెలంగాణ హెల్త్ డైరెక్టర్ నియామకంపై సంబురాలు

ఎల్గూర్‌స్టేషన్ గేట్‌తండాలో పటాకులు కాల్చుతున్న తండా వాసులు

సంగెం, డిసెంబర్ 20: తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్‌గా డాక్టర్ బానోత్ రవీంద్రనాయక్‌ను నియమించడంతో ఆయన స్వగ్రామం బిక్కోజీనాయక్ తండాలో ప్రజలు సంబురాలు చేసుకున్నారు. బుధవారం ఎల్గూర్‌స్టేషన్ గేట్‌తండాలో పటాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు.

జిల్లా స్థాయిలో యువజన పోటీలు

భూపాలపల్లి: వరంగల్ జిల్లా యువజన, క్రీడల అధికారి ఆధ్వర్యంలో 15-29 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులకు సాంస్కృతిక, జీవన నైపుణ్య విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల అధికారి సత్యవాణి తెలిపారు. వివరాలకు 7702155096, 9948185608 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

రేపు నేషనల్ మ్యాథమెటిక్స్ డే

హనుమకొండ: హంటర్ రోడ్డులోని రీజనల్ సైన్స్ సెంటర్‌లో తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో ఈ నెల 22న నేషనల్ మ్యాథమెటిక్స్ డే నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్టు ఆఫీసర్ నితీశ్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తామని, 22న సైన్స్ సెంటర్‌లో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు

కాశీబుగ్గ, డిసెంబర్ 20 : నగరంలోని 14వ డివిజన్ సుందరయ్యనగర్ జడ్పీ పాఠశాల విద్యార్థులు బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించారు. ఎస్‌బీఎఫ్ఐ ఆధ్వర్యంలో తొర్రూరులో ఈ నెల 17,18న అండర్-17 విభాగంలో బాలుర జట్టు చాంపియన్‌గా నిలిచి బంగారు పతకం సాధించింది. బాలికల జట్టు తృతీయ స్థానంలో నిలిచింది.

అగ్రంపహాడ్ జాతర ఏర్పాట్ల పరిశీలన

ఆత్మకూరు, డిసెంబర్ 20 : మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను బుధవారం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేశ్‌కుమార్ మాట్లాడుతూ జాతర సమయంలో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. సీఐ రవిరాజు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, కార్యనిర్వహణ అధికారి శేషగిరి, జాతర కమిటీ మాజీ చైర్మన్ బోరిగం స్వామి పాల్గొన్నారు.

సోమేశ్వర్‌రావును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అరూరి

బాధితులకు అరూరి పరామర్శ

పర్వతగిరి, డిసెంబర్ 20: అనారోగ్యంతో చికిత్స తీసుకున్న రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు చింతపట్ల సోమేశ్వర్‌రావు, ఇటీవల మృతి చెందిన కల్లెడకు చెందిన ముంజాల సమ్మయ్య గౌడ్‌కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రాములు, మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, ఉప సర్పంచ్ జనార్దన్‌గౌడ్, నాయకులు సర్వర్, వెంకన్న, బాబు, బాస్కర్, షబ్బీర్ అలీ ఉన్నారు.

రైలుకింద పడి విద్యార్థి ఆత్మహత్య

శ్రీధర్(ఫైల్)

ధర్మసాగర్, డిసెంబర్ 20: మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన విద్యార్థి గుంటుపల్లి శ్రీధర్ (15) రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీధర్ మిర్యాలగూడలోని ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉంటూ పదో తరగతి చదువుతున్నాడు. మిర్యాలగూడ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

గీసుగొండలో మరొకరు..

గీసుగొండ : రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఊకల్‌లో బుధవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మొగసాని రమేశ్ (34) వ్యవసాయ పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులు అధికం కావడంతో వాటిని తీర్చలేక మనస్తాపానికి గురై ధర్మారం రైల్వేగేటు సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

వరంగల్, డిసెంబర్ 20: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. బుధవారం గ్రేటర్‌లో పూర్తయిన పలు అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి ఆయన తనిఖీ చేశారు. కరీంనగర్ హైవే నుంచి చింతగట్టు పీజీఆర్ గార్డెన్ వరకు నిర్మించిన బీటీ రోడ్డును పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్, 6వ డివిజన్ మర్కజీ పాఠశాల ప్రాంతంలో నిర్మించిన సీసీ రోడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించకుంటే బిల్లుల్లో కోత విధిస్తామని హెచ్చరించారు. డీఈ సారంగపాణి, ఏఈలు విజయలక్ష్మి, రాగి శ్రీకాంత్ పాల్గొన్నారు.

వేములవాడలో ఎమ్మెల్యే పూజలు

వేములవాడ రాజన్నకు కోడె కడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, డిసెంబర్ 20: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం వేములవాడలోని రాజరాజేశ్వరస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు స్వామి వారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రఘు

ఎస్వీఎస్‌లో ఇంజినీరింగ్ అసోసియేషన్ డే

హసన్‌పర్తి, డిసెంబర్ 20: భీమారంలోని ఎస్వీఎస్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ అసోసియేషన్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్ఈలు పొన్నాల రామయ్య, భూపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు కళాశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. ఎస్వీఎస్ విద్యా సంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్ రావు, హెచ్‌వోడీ శివకృష్ణ, ప్రిన్సిపాల్ రఘు, కమలాకర్‌రావ